బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్‌కు భయం

ఉద్యమకారులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి

నవాబుపేట, డిసెంబర్ 9: బీఆర్ఎస్‌ను చూసి కాంగ్రెస్ భయపడుతున్నదని ఆ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షుడు అనంతమోళ్ల దయాకర్‌రెడ్డి అన్నారు. నవాబుపేట మండలం బీఆర్ఎస్‌కు కంచుకోట అని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామన్నారు. . విజయ్ దివస్‌ను పురస్కరించుకుని సోమవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి తెలంగాణ ఉద్యమకారుడు మహేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మహేందర్‌రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డిని సన్మానించారు. అనంతరం మండలంలోని ఉద్యమకారులు, బీఆర్ఎస్ నవాబుపేట మండల సలహాదారులు మందుల విజయ్ కుమార్, మహ్మద్ గౌస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం శాంతికుమార్‌లను శాలువాలతో సన్మానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నవాబుపేటలో బీఆర్ఎస్‌పై కక్షకట్టి అరెస్టులు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ఈ రోజు కూడా తన సొంత గ్రామం ముబార క్‌పూర్‌కు ఉదయం ఆరు గంట సమయంలోనే ఇద్దరు పోలీసులు వచ్చి తనను స్టేషన్‌కు తీసుకు రావడంలో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయమనడం తప్పా అని ప్రశ్నించారు.

కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు దాస్ గౌడ్, సలహాదారులు విజయ్‌కుమార్, గౌస్, వర్కింగ్ ప్రెసిడెంట్లు శాంతి కుమార్, పురు షోత్తంచారి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్, యూత్ అధ్యక్షుడు సంతోషిరెడ్డి, కార్యదర్శి మహేశ్, సోషల్ మీడియా అధ్యక్షుడు తల్లారి శేఖర్, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కుమార్, కార్యదర్శి వెంకటేశ్, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, కేశవపల్లి పార్టీ అధ్యక్షుడు పరమేశ్, కార్యదర్శి మల్లేశం తదితరులు ఉన్నారు.

మండల వైద్యాధికారిగా దేవిక

పూడూరు, డిసెంబర్ 9: పూడూరు మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధి కారిగా దేవిక బాధ్యతలు స్వీకరించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహించిన డాక్టర్ సుష్మను నెల రోజులు ముగియక ముందే జిల్లా కార్యాలయానికి ఉన్నతాధి కారులు బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న డాక్టర్ దేవిక సికింద్రాబాద్ బస్తీ దవాఖాన నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలి పారు.

మండల వ్యవసాయాధికారిగా ప్రసన్న లక్ష్మి బాధ్యతలు

వికారాబాద్, డిసెంబర్ 9: వికారాబాద్ మండల వ్యవసాయాధికారిగా ప్రసన్న లక్ష్మి మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏవోగా విధులు నిర్వహించిన జ్యోతి నవాబుపేటకు బదిలీ అయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయంలో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తా మని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటా మన్నారు.

నేటి నుంచి టీబీ పరీక్షలు

కొడంగల్, డిసెంబర్ 9: టీబీ నివారణలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట, దౌల్తాబాద్ మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో డా. రవీంద్రయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంగళ వారం దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, బుధవారం కొడంగల్ సివిల్ ఆసుపత్రిలో, గురువారం బొంరాస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీర్ఘకాలిక దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారు పరీక్షలు చేసుకోవాలని సూచించారు. పరీక్షల్లో టీబీ వ్యాధి నిర్ధారణ అయితే అటువంటి వారికి మందులు అందించి చికిత్స నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు.

ఆటోడ్రైవర్ ఆత్మహత్య

శేరిలింగంపల్లి, డిసెంబర్ 9 : అప్పుల బాధతో ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన పత్లావత్ శ్రీను(24) జల్సాలకు అలవాటుపడి అప్పులు చేయడం ప్రారంభించాడు. వారం రోజులుగా అప్పులు తీర్చాలని ఒత్తిడి పెరగడంతో మనస్తాపానికి గురైన శ్రీను ఆదివారం రాత్రి తన గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499. NT-338976-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

LOST OF PASSPORT

I, AMARENDARJI DANDETKAR, S/o. Ramachandarji, R/o. H.No. 2-25, Loyapally (V), Manchal (M), R.R. Dist., T.S. I have Lost My Original Passport bearing No: L5383712 along with ATM Card, issued on: 16-01-2014, Date of Expiry: 15-01-2024, while I was travelling from Karmanghat to Loyapally Village by Bike on 10-11-2024. If anybody found, please Contact: 9000689618

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

సీపీఎస్ రద్దులో భాగంగా కరపత్రాలను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్, డిసెంబర్ 9 : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని జిల్లా ఇన్‌చార్జి చంద్రకాంత్ పేర్కొన్నారు. సోమవారం పాత పెన్షన్ సాధన కోసం వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజస్థాన్, జార్ఖండ్, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారన్నారు. అదే విధంగా తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అధ్యక్షుడిగా వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలిగా మహేశ్వరి, ఉపాధ్యక్షుడిగా సేవ్యానాయక్, కోశాధికారిగా రాజకుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా అశోక్, రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్, రాష్ట్ర సాహిత్య సభ్యుడు , మురహరినాథ్, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి దినేశ్ సింగ్, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్‌తో పాటు చరణ్, రాజ్‌కుమార్, మౌనిక, అనసూజ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

దోమ, డిసెంబర్ 9: మండల పరిధిలోని తిమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామ యువకుడు మల్గాస్ రవికుమార్ టై, బెల్టులను సమకూర్చగా మండల అభివృద్ధి అధికారి మహేశ్‌బాబు, ఎంఈవో వెంకట్ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మల్గాస్ రవికుమార్‌ను వారు అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నర్సింహులు, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,డిసెంబర్ 9: రైలు ఢీకొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన మోహన్ కుమారుడు సంజయ్‌మోహన్ (51) కూలి పనిచేస్తుంటాడు. ఆదివారం బుద్వేల్-ఫలక్‌నామ రైల్వేస్టేషన్‌ల మధ్య వరంగడ్డ సమీపంలో పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. సమాచా రం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సంజయ్‌మోహన్‌ను చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

చేసిన పనికి డబ్బులు అడిగినందుకు

సబ్ కాంట్రాక్టర్‌పై దాడి

ఎల్బీనగర్, డిసెంబర్ 9 : పనిచేసిన అనంతరం డబ్బులు ఇవ్వాలని కోరిన సబ్ కాంట్రాక్టర్‌పై ఆర్కేపురం కార్పొరేటర్ భర్త ధీరజ్‌రెడ్డి దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో ఆర్కేపురం కార్పొరేటర్ భర్త ధీరజ్‌రెడ్డి వద్ద పెద్దపల్లికి చెందిన దాసరి హనుమయ్య సబ్ కాంట్రాక్ట్ పనులు చేశాడు. అయితే బిల్లుల చెల్లింపు విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. ఈ క్రమంలో శనివారం రాత్రి డబ్బుల విషయం మాట్లాడేందుకు స్నేహితులు భాస్కర్, దాసరి కిషన్, కడెం, ఆముదాల నర్సయ్య, వల్లపు మంగితో కలిసి హనుమయ్య ఆర్కేపురంలోని ధీరజ్‌రెడ్డి కార్యాలయానికి వెళ్లాడు. తనకు కాంటాక్ట్ చేసిన పనులకు సంబంధించి రూ.34లక్షలు రావాలని కోరగా.. లేదు రూ. 16 లక్షలు మాత్రమే ఇవ్వాలని ధీరజ్‌రెడ్డి వాదించాడు. ఈ విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొనడంతో ధీరజ్‌రెడ్డి.. తన అనుచరులతో కలిసి హనుమయ్యపై దాడికి పాల్పడటంతోపాటు హనుమయ్య వెంట వచ్చిన

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హనుమయ్యను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

భాస్కర్ అనే వ్యక్తిపై కులం పేరుతో దూషించాడు. వెంటనే ధీరజ్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని బాధితుడి కుమార్తె దాసరి ఉష ఆధ్వర్యంలో పలువురు పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం బాధితులు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ధీరజ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి.. అదుపులోకి తీసుకుని ఏసీపీ కార్యాలయానికి తరలించారు. అలాగే.. బీజేపీ నాయకులు కూడా హనుమయ్య, అతని అనుచరులు తమపై దాడిచేయడంతోపాటు ప్రవీణ్‌అనే వ్యక్తిని కులంపేరుతో దూషించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా.. దాసరి హనుమయ్యపై దాడి విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్.. ఎల్బీనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడిని పరామర్శించారు.

అనుచరులతో కలిసి ఆర్కేపురం కార్పొరేటర్ భర్త దౌర్జన్యం

బాధితుల ధర్నా..

ధీరజ్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

బాధితుడిని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

ప్రియురాలి హత్య కేసులో యావజ్జీవశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, డిసెంబర్ 9 (నమస్తే తెలంగాణ): వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకుని.. ఆపై హత్యచేసిన కేసులో నిందితుడు కండుగులె శ్రీకాంత్‌కు యావజ్జీవకారాగార శిక్ష , మూడు వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి కవిత తీరునిచ్చారు. అదనపు పీపీ వెంకటేశ్వర ప్రసాద్ కథనం ప్రకారం.. కర్నాటక రాష్ట్రం బీదర్ జిల్లా చికోడ్ గ్రామానికి చెందిన బిర్‌దార్ జ్యోతి(35).. తన భర్తతో వివాదం తలెత్తగా ఇద్దరు కూతుళ్లను తీసుకుని హైదరాబాద్‌కు వచ్చి అత్తాపూర్‌లోని రాంబాగ్‌లో ఉంటుంది. అయితే తన గ్రామానికి చెందిన చిన్ననాటి క్లాస్‌మెట్ అయిన శ్రీకాంత్ వస్తుండటంతో ఇద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి వివాహేతర సంబంధానికి దారి తీసింది. కొన్నాళ్ల తరువాత ఇరువురి మధ్య గొడవ జరగడంతో 2019 నవంబర్ 4న జ్యోతిని హత్యచేసి పారిపోతాడు. అత్తాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి.. నిందితుడు శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి, కోర్టులో చార్జిషీట్‌లో దాఖలు చేశారు. దీంతో సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

పాతకక్షలతో స్నేహితుడిపై కత్తితో దాడి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 : జీడిమెట్ల గ్రామానికి చెందిన బాలపోగు ప్రేమ్, జాషువాలు స్నేహితులు. శుక్రవారం రాత్రి ఇద్దరు మద్యం సేవించిన అనంతరం పాతకక్షలను గుర్తు చేసుకొని గొడవకు దిగారు. దీంతో జాషువా తన వెంట తెచ్చుకొన్న కత్తితో ప్రేమ్ కడుపులో, కుడిచేతిపై పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అతడిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి మండలస్థాయి ఆటలపోటీలు

పరిగి, డిసెంబర్ 9: ఈనెల 11, 12 తేదీల్లో మండల స్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలలో క్రీడాకారులందరూ పాల్గొనాలని పరిగి ఎంపీడీవో ఎం.ఎ.కరీం ఒక ప్రకటనలో కోరారు. క్రీడాకారులు తమ గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా వ్యాయామ ఉపాధ్యాయులను కలిసి తమ పేర్లు నమోదు చేయించు కోవాలని సూచించారు. సీఎం కప్‌లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఓపెన్ అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ పోటీలు పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.1 ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 8187891301, 9441282993లలో సంప్రదించాలని ఆయన కోరారు.

మర్పల్లి: రెండు రోజుల పాటు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజమల్లయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులోకబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తో పాటు రన్నింగ్ పోటీలు ఉంటాయని, జూనియర్స్ 18 ఏండ్ల లోపు వారు, సీనియర్స్ 18-35 ఏండ్ల లోపు వారు వారు పోటీల్లో పాల్గొనాలన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు, యువ జన సంఘాలు ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్లతో వచ్చి ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఉ 9 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 900033 7072, 9963064052, 949038850 సప్రదించాలన్నారు..

బంట్వారం: ఈ నెల 11న మండల స్థాయి సీఎం క్రీడా పోటీల సెలక్షన్‌లు స్థానిక జడ్పీ హెచ్ఎస్‌లో నిర్వహించనున్నట్లు ఎంఈవో చంద్రప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు గ్రామ పంచాయతీ నుంచి ఒక జట్టు మాత్రమే అర్హత ఉంటుందన్నారు. పోటీలలొ పాల్గొను క్రీడాకారులు తమ పేర్లను మొబైల్ అప్ టీజీసీఎం సీయూపీ 2024లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

కులకచర్ల: ఈ నెల 11, 12వ తేదీల్లో నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో అర్హత కలిగిన గ్రామీణ క్రీడాకారులు పాల్గొనాలని కుల కచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాల ఆవర ణలో క్రీడా ప్రాంగణాన్ని తహసీల్దార్ మురళీధర్, ఎంఈవో హబీబ్‌అహ్మద్‌లతో కలిసి పరిశీలించారు. గ్రామీణ క్రీడాకారులు తమ గ్రామ పంచాయతీ కార్యదర్శులను కానీ, వ్యా యామ ఉపాధ్యాయులను కానీ కలిసి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ షాక్‌కు గురై కార్మికుడికి గాయాలు



విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న తోటి కార్మికులు

శంషాబాద్ రూరల్, డిసెంబర్ 9 : మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైన కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ ఘటన శంషాబాద్‌లో చోటు చేసుకున్నది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖలో పని చేస్తున్న మహ్మద్‌గౌస్‌పాషా అనే కార్మికుడు ఆదివారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్‌గూడలో ఫీడర్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. వెంటనే తోటి కార్మికులు అతడిని స్థానిక ప్రైవేటు దవాఖానకు, అక్కడి నుంచి నగరంలోని కేర్ దవాఖానకు తరలించారు. అయితే.. బాధితుడికి న్యాయం చేయాలని తోటి కార్మికులు శంషాబాద్ విద్యుత్‌సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. స్పందించిన విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా మాట్లాడుతూ.. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి.. కార్మికుడికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని అన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు

ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668

ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

మద్యానికి బానిసే వేధింపులు

భర్తను కడతేర్చిన భార్య

యాలాల, డిసెంబర్9: మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో సోమవారం తాగి వేధిస్తున్నాడనే కోపంతో భర్తను హత్య చేసిన ఘటన వెలుగు చూసింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... ఖాజామియా(30) భార్య అర్షా బేగం, పిల్లలతో కలసి జీవిస్తున్నాడు. ఖాజామియా మద్యానికి బానిసై తాగి భార్యను వేధించేవాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం మళ్లీ వేధించడంతో బండరా యితో అతని తలపై బలంగా మోదడంతో ఖాజామియా అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరి తెలిపారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, జీవమిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు

కులకచర్ల, డిసెంబర్ 9 : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బండవెల్కిచర్ల సాంఘిక సంక్షేమ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాలలో జీవమిత్ర ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ చాలా ప్రమాదకరమైనదని గ్రామ గ్రామాన ఈ విషయంపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు కృషి చేస్తున్న జీవమిత్ర ఆర్గనైజేషన్ నిర్వాహకులు భరత్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌లను అభినందించారు. కార్యక్రమంలో అధ్యా పకులు గోవర్ధన్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయించాలని వినతి

సీనియర్ అసిస్టెంట్ కృష్ణకుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

మర్పల్లి, డిసెంబర్ 9 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయించాలని టీజీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిశెట్టి కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నుంచి మినహాయింపు, పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైనా పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, శ్రీశైలం, గోపాల్, మహేశ్, చంద్రశేఖర్, ప్రేమ్‌కుమార్, అశోక్ కుమార్, అర్చన, అనిత, స్వరూప పాల్గొన్నారు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

కులకచర్ల, డిసెంబర్ 9 : మండల పరిధిలోని సాల్వీడ్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభను కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంచందర్, ఉపాధ్యాయులు మన్నాన్, స్వయం ప్రకాశ్, తులసీనాయక్, వెంకటేశ్, రమేశ్‌కుమార్, ప్రసాద్, కేశవులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ యాదమ్మ పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కులకచర్ల, డిసెంబర్ 9 : ఈ నెల 14న పరిగిలోని కేఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు వి. రమేశ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో హబీబ్‌అహ్మద్ టీఎస్‌యూటీఎఫ్ మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు గౌరవ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, మండల సీనియర్ నాయకులు చందర్, శంకర్, శీనయ్య, కృష్ణయ్య, మహేశ్, శివప్రసాద్, వెంకటయ్య, నర్సింహులు, మల్లేశ్, బాబు, శేఖర్‌రెడ్డి, ప్రవీణ్, కవిత, అయేషా, రాంరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అంజిలయ్య, పెంటయ్య, కరుణాకర్ పాల్గొన్నారు

దోమ మండలంలో..

దోమ: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 14న పరిగి పట్టణంలోని కేఏఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను మండల అధ్యక్షుడు వసురామ్ అధ్యక్షతన మండల విద్యాధికారి వెంకట్,ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆంజనేయులుగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వసురామ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు జంగయ్య, మేగ్యానాయక్, యునియన్ సభ్యులు రాములు, రవికుమార్, మల్లేశం, శోభ, పాండు రంగాచారి, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని..

క్వారీలో దూకి యువకుడు ఆత్మహత్య

శేరిలింగంపల్లి, డిసెంబర్ 9: తల్లి మందలించిందని ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ యువకుడు క్వారీలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్ మసీదుబండా ప్రాంతానికి చెందిన కన్నెటి అప్పారావు కూమారుడు దుర్గాప్రసాద్(21) స్థానికంగా ఉన్న ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అయితే..డ్యూటీ సరిగ్గా చేయడం లేదని దుర్గాప్రసాద్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో దుర్గాప్రసాద్‌ను ఈనెల 7న తల్లి మందలించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆతను కోపంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తల్లి దండ్రులు ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. సోమవారం మసీదుబండా సమీపంలోని ఓ క్వారీ గుంతలో దుర